కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 20 జనవరి 2024 11పేజీలు

## రాబోయే రోజుల్లో మహిళలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత రావాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

## ప్రభుత్వం తమ కోసమే

# పనిచేస్తుందన్న భావన ప్రజల్లో కల్పించాలి

- ప్రజలకు, భక్తులకు గుడ్ ఫీల్ కల్పించాలి
- మున్సిపాలిటీ, వి టి డి ఎ పరిధిలో పెండింగ్ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి.
- ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా వేములవాడ, ఆలయ పరిసరాలను తీర్చిదిద్దాలి
- క్యూ లైన్ ల క్రమబద్ధికరణ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- భక్తుల కేంద్రంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి
- వేములవాడ అభివృద్ధిపై సమీక్షలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సూర్య రాజన్న సిరిసిల్ల

వచ్చే ఫిబ్రవరిలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనున్న దృష్ట్యా ఇప్పటికే శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తుల తాకిడి ఇప్పటికే పెరిగింది. మార్చి మొదటి వారంలో మహాశివరాత్రి జరగనున్న దృష్ట్యా మున్సిపాలిటీ, VTDA పరిధిలో పెండింగ్ పనులను మిషన్ మోడ్ లో పూర్తి చేసి దక్షిణ కాశీ గా పేరొందిన వేములవాడ ను ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ,శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దాలనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు.కొత్త ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న భావన ప్రజల్లో కల్పించాలన్నారు. ప్రజలకు, భక్తులకు గుడ్ ఫీల్ అయ్యేలా చూడాలన్నారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో VTDA, టెంపుల్, మున్సిపాలిటీ అభివృధి పనులు, సాంకేతికదన్నుగా వరి పంట దిగుబడి పెంచేందుకు " నా పంట" పేరుతో రూపొందించిన మొబైల్ ఆధారిత అప్లికేషన్ పనితీరు, కేజ్ కల్చర్



(మిగతా 2లో)

## కాసుల వేటలో

# గ్రామ కార్యదర్శులు

## - డబ్బులిస్తే కాని పని కాదు

సూర్య బీర్పూర్

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని కొందరు పంచాయతీ కార్యదర్శులు కాసులవేటలో పడి కాని పనులు కూడా తప్పుడు మార్గంలో చేసి పెడుతూ అక్రమార్కుల పాలిట వరంలా మారుతున్నారు, తద్వారా తమ జేబులు నింపుకుంటున్నారు. గ్రామాల్లో ఇంటి అనుమతుల నుండి, ఇంటి విలువ ధ్రువీకరణ పత్రాల వరకు మామూళ్లు తీసుకుని జారీ చేస్తున్నారు. గ్రామాల్లో అభివృద్ధి కమిటీ ల పేరిట నిర్వహించే టెండర్లను అడ్డుకోకుండా వారికి సహకరించి తమ "దారి" తాము చూసుకుంటున్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన ఓ వ్యక్తి అందిన కాడికి దండుకున్నాడని, అతని వల్ల గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని జెడ్పి చైర్ పర్సన్, కలెక్టర్ కు స్థానిక సర్పంచ్ ఫిర్యాదు చేయడం అప్పట్లో చర్చానీయంశంగా మారగా చేసేదేమి లేక ఆ కార్యదర్శి బుగ్గారం మండలానికి బదిలీ చేపించుకుని

(మిగతా 2లో)



## రామగుండం నగర మేయర్‌పై

# అవిశ్వాసానికి ముహూర్తం ఖరారు!

- కేంద్ర మంత్రి శరణుగోరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ?
- అవసరమైతే ముకుమ్మడిగా బిజెపిలో చేరే ఆలోచన

సూర్య-గోదావరిఖని:

రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పై అవిశ్వాసం వేటు వేసేందుకు బీఆర్ఎస్ పార్టీతోపాటు ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి ఆ పార్టీలో చేరిన కార్పొరేటర్లు శుక్రవారం పట్టణంలో సమావేశమై ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు, తర్వాత మేయర్ వ్యవహార శైలిలో మార్పులు రావడం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ల ను ఎద్దేవా చేసే విధంగా మాట్లాడడం లాంటి చర్యలతో కార్పొరేటర్లు కొంత ఆగ్రహంగా

(మిగతా 2లో)




# వడ్డించాలంటే వడ్డీకి తేవాల్సిందే

- మద్యాహ్న భోజన కార్మికుల కష్టాలు
- పెరిగిన ధరలతో బ్రతుకు బరువు
- విద్యార్థులకు అందని పౌష్టికాహారం

సూర్య మల్లాపూర్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మద్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి అప్పు చేసి పప్పుకూడు అన్నట్లు మారింది. చాలీచాలని జీతాలు, నెలనెలా సక్రమంగా బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు మద్యాహ్న భోజనం వడ్డించాలంటే వడ్డీకి డబ్బులు తెస్తూ అప్పుల పాలవుతున్న పరిస్థితి ఏర్పడింది. ఆరు నెలలుగా బిల్లులు, జీతాలు రాక అష్టకష్టాలు పడుతున్నామని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన కరువైంది. నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటుంటే ప్రభుత్వం మాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్‌ను పెంచకపోవడం, సమయానుకూలంగా చెల్లించకపోవడంతో కార్మికుల బ్రతుకు తెరువు కష్టం అవుతోంది. దీంతో ప్రభుత్వం, విద్యాశాఖ సూచించిన మెనూ ప్రకారం వారానికి మూడు సార్లు గుడ్డు, ఆకుకూరలు వంటి పౌష్టికాహారం విద్యార్థులకు అందడం లేదు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం, మద్యాహ్న భోజన కార్మికులకు

(మిగతా 2లో)

# నేటి నుండి ఎస్ఎంసి ఎన్నికలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీ ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణ కు ఈనెల 20 నుండి ప్రభుత్వం ప్రారంభించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడం ద్వారా పాఠశాలల అభివృద్ధి కింద వచ్చనే ఉద్దేశంతో ప్రభుత్వం 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు అవుతాయి. వీటి పదవీ కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది. కాగా 2019లో నవంబర్ లో పాఠశాలల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు జరుగగా కరోనా మూలంగా వారి పదవీ కాలాన్ని రెండు సంవత్సరాల పాటు పొడిగించారు. గత విద్యా సంవత్సరంలో మన ఊరు - మన బడి, మన బస్తి - మనబడి కార్యక్రమం కింద అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. కొన్ని పూర్తికాగా మరికొన్ని ఇంకా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో 20వ తేదీ నుండి ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది.



మరికొన్ని ఇంకా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో 20వ తేదీ నుండి ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది.

**నేడు నోటిఫికేషన్.....**

ఈనెల 20వ తేదీ శనివారం రోజున ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, అదే రోజు మధ్యాహ్నం ఆయా పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రుల ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు. 22 నుండి 23 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ చేస్తారు. 24న తుది ఓటర్ల జాబితా ప్రకటన, 29న పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఎన్నిక జరుగుతుంది. అదే రోజు చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించి ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తారు. కాగా ఎస్ఎంసి ఎన్నికలకు ఒకటి నుండి 8వ తరగతి చదివే పిల్లల తల్లిదండ్రులు మాత్రమే అర్హులు. ప్రతి తరగతిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకుంటారు. ముగ్గురు సభ్యులలో ఎస్సీ, ఎస్టీ వలస వచ్చిన వారు హెచ్ఐవి బాధితుల తల్లిదండ్రుల్లో ఒకరు, రెండో సభ్యుల్లో బీసీ, మైనారిటీ 60 వేల ఆదాయంలోపు ఉన్న ఓసి ల నుండి ఒకరిని, మూడో సభ్యుల్లో కులం, మతం సంబంధం లేకుండా పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరిని ఎన్నుకుంటారు. ప్రతి ముగ్గురు సభ్యుల్లో ఇద్దరు మహిళలు తప్పనిసరి అని నిబంధనలు చెపుతున్నాయి.

**నిబంధనల ప్రకారం ఎన్నికలు....**

హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అధికారుల ఆదేశం మేరకు ఎస్ఎంసి ఎన్నికలు జరుగుతాయని హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 30, ప్రాథమికోన్నత పాఠశాలల 6, ఉన్నత పాఠశాలలు 13 ఉన్నాయని ఆయన తెలిపారు.

# రిజర్వ్ బ్యాంకులో ఉద్యోగం సాధించిన ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ ,పి.జి. కళాశాలకి చెందిన పూర్వ విద్యార్థిని ముత్యాల మాధురికి రిజర్వుబ్యాంక్ లో ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థిని ముత్యాల మాధురినిని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి పువ్వుల బొకే అందించి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని మాధురికి తల్లిదండ్రులు లేక పోవడంతో తమకాలేజి యాజమాన్యం, అధ్యాపక బృందం చేయూతనిచ్చిందని తన ఉ ద్యోగ అవకాశాల సాధనకి తోడ్పాటునందించామని, విద్యార్థినుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా శిక్షణా నైపుణ్యాల కార్యక్రమాలను రూపొందిస్తు న్నాట్లుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్. వైస్ ప్రిన్సిపాల్స్, డా. బి. విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్రెడ్డి, అధ్యాపకులు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## పారడైజ్ పాఠశాలలో ప్రారంభమైన స్పోర్ట్స్ మీట్- 2024

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక రేకుర్తిలోని పారడైజ్ పాఠశాలలో శుక్రవారం వార్షిక స్పోర్ట్స్ మీట్-2024 క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డాక్టర్ %××% పి. ఫాతిమా రెడ్డి విచ్చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో నైపుణ్యంగా తీర్చిదిద్దేందుకు భాషా. సాంస్కృతిక క్రీడా పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో భాగంగా విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, క్రికెట్ మొదలగు పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ సీఈవో ఉమాకాంత్ , ప్రిన్సిపాల్ టీ వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ మధు,ఏఓ కే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఉతీర్ణత సాధించిన సైనిక్ స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**



2023-24 విద్యా సంవత్సరం లో అజిమ్-ప్రేమ్ జి యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సాంఘీక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల, కళాశాల విద్యార్థులు 20 మంది ఉతీర్ణత సాధించి ఇంటర్వ్యూ కి ఎంపిక అయ్యారు.తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నుండి 52 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకి ఎంపిక కాగా సైనిక పాఠశాల, కళాశాల రుక్మాపూర్ నుండి 20 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం.ఈ ఫలితాల పట్ల కళాశాల సెక్రటరీ డా.ఈ.నవీన్ నికోలస్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారని డైరెక్టర్, ప్రిన్సిపాల్ తెలిపారు.అలాగే విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని ఉతీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కే.సి రావు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .లచ్చయ్య అభినందించారు.

## వృద్ధులకు అన్నదానం చేసిన వైద్యులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లో నీ ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమంలో వైద్యురాలు వొడ్నాల రజిత జన్మదినం సందర్భంగా రజిత- జంగిలి శశికాంత్ దంపతులు అన్నదానం,పండ్లు,ఇతర సామగ్రి శుక్రవారం పంపిణీ చేశారు.సేవ భావాన్ని మించిన మరొకటి లేదని,ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనీ రమేష్,మొసారపు సంతోష్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన కారు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం కేంద్రంలోని అంబేద్కర్ కూడలి సమీపంలో ప్రధాన రహదారి పై కరీంనగర్ వైపు వెళుతున్న ఓ గ్రానైట్ లారీని అదుపు తప్పి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పెను ప్రమాదం తప్పి కారులోనే ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## గొర్రెలు మేకలు పెంపకదార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) నూతన సంవత్సర (2024) క్యాలెండర్ ను జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బి నరేందర్ చేతులమీదుగా కరీంనగర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ని త్వరగా గొర్రెల పంపిణీ చేపట్టాలని జీ ఎం పి ఎస్ నాయకులు కోరగా జిల్లా అధికారి మాట్లాడుతూ ముందుగా గొర్రెల మేకల పెంపకదార్ల సంఘం నాయకులకు అభినందనలు తెలియజే శారు. నూతన సంవత్సరం లో జీఎంపిఎస్ తలపెట్టిన అన్ని కార్యాలు విజయవంతం కావాలని కోరుకుం టున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే అదేశాలనుసారం గొర్రెల పంపిణీ ఉంటుందని తెలిపారు. అలాగే జీవాలకు వ్యాక్సిన్ లు అందుబాటులో ఉన్నాయి వాటిని గొర్ల కాపురాలు వినియోగించు కోవాలని సూచించారు. అలాగే నట్టల నివారణ మందులు వచ్చిన వెంటనే అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్, ఉపాధ్యక్షులు వేల్పుల కొమురయ్య యాదవ్, పిల్లి రవి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మనబొయిన నర్సయ్య యాదవ్ ,కేశబొయిన రవి యాదవ్,నల్లెంగి కొమురయ్య యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, ఔరగాని శ్రీహరి యాదవ్,మర్రి రాజు యాదవ్,బన్న తిరుపతి యాదవ్, అమ్ముల రాజ్ కుమార్ యాదవ్, ఆవుల ఓదెలు యాదవ్, దాడి అనిల్ యాదవ్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

**సూర్య, చొప్పదండి**



కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయ 2024-2025 ప్రవేశ పరీక్ష నేడు శనివారం జరుగుతుంది.ఇందులో ఆరవ తరగతిలో 80 సీట్లు ఉండగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 7105 విద్యార్థులు పోటీపడుతున్నారు. 20వ తేదీన ఉదయం 11.30 గం నుండి 1.30 గం ల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షలో 80 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం మార్కులు 100 నెగిటివ్ మార్కులు ఉండవన్నారు. ఓఎంఆర్ సీట్లు విద్యార్థులు విధిగా హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి వెంట తెచ్చుకొనగలరని,ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.ఉదయం 11 గంటల తర్వాత ఎవరిని అనుమతించబడదని పేర్కొన్నారు.ఏదైనా సమస్యలు సందేహాలు ఉన్నట్లు అయితే ఈ క్రింది నంబర్లకు సంప్రదించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.9490395 216, 99 66759402, 988 5101327.


**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



**బహిరంగ ప్రకటన**

తేదీ :19-1-2024

సమస్త ప్రజానీకానికి తెలియజేయు నది ఏమనగా నా క్లయింటు తొగరి లక్ష్మీపతి S.భూమయ్య గ్రామము దమ్మన్న పేట, మేడిపల్లి మండలం గారికి సంబం ధించినటువంటి ఒరిజినల్ రిజిస్టర్ దాన పత్రము డాక్యుమెంట్ నంబరు, 3435/2009, తేదీ 17-12-2009 సబ్ రిజిస్ట్రార్ కోరుట్లకు సంబంధించినది. నా క్లయింటు తన గ్రామము దమ్మన్నపేట నుండి మేడిపల్లికి బైకుపై వెళ్ళుచుండగా తేదీ 2-1-2024 రోజున తెలియకుండా బైకు పైనుండి జారీ ఎక్కడ పడిపోయినదో తెలియలేదు. అట్టి విషయము ఎస్ఐ మేడిపల్లి గారికి తెలుపగా, వారు కూడా పై డాక్యుమెంటు గురించి ప్రయత్నిం చినను దొరకనందున ఎస్సై మేడిపల్లి గారు 11-1-2024 న సర్టిఫికెట్ను జారీ చేసినారు. కావున పై ఒరిజినల్ దాన పత్రం ఎవరికైనా దొరికినచో ఈ క్రిందిద అడ్రస్ లో అప్పగించ గలరు. లేదా అట్టి డాక్యుమెంట్పై ఎవరికైనా హక్కులు ఉన్న చో కూడా ఈ క్రింది అడ్రస్లో సంప్రదించగలరు.

ఇట్లు

కోడం సురేష్, న్యాయవాది

సురభి సుక్రుతి అపార్ట్మెంట్స్, బైపాస్ రోడ్, సిరిసిల్ల

సెల్: 9440405583.

# 500 సంవత్సరాల కల నెరవేరబోతుంది

**- ఆర్డీఓ నరసింహామూర్తి**

**సూర్య జగిత్యాల**



500 సంవత్సరాల పోరాటం జరిపి నెరవేర్చుకుంటున్న కల ఈనెల 22న నెరవేరబోతుందని, దేశం యావత్తు రామనామ జపంలో ఓలలాడుతుందని జగిత్యాల ఆర్డీఓ నరసింహామూర్తి అన్నారు. అయోధ్య రాముని ప్రతిష్టా మహోత్సవం, 500 సంవత్సరాల పోరాట చరిత్ర, ఆధ్యాత్మిక చింతనతో పాటుగా శ్రీరామచంద్రుడి విశేషాలు తదితర అంశాలతో కూడిన జాగృతి ప్రత్యేక సంచికను శుక్రవారం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ రామాలయంలో శుక్రవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షితల వితరణ, ఆలయాల్లో పూజా కార్యక్రమాలు తదితర అంశాలతో కూడిన కార్యక్రమాలు దేశమంతటా జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో జనవరి 22 దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయనం సృష్టించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి హింసాయిత విధానం లేకుండా ఓపికతో అయోధ్య రాముడి ప్రతిష్టాపన కోసం 500 సంవత్సరాల పోరాటం మరిచిపోలేని ఘట్టమనీ, రాముడి విగ్రహ ప్రతిష్టాపన కోసం లక్షలాదిమంది కరసేవకులు, హిందువులు, అన్ని వర్గాల వారు ఓర్మితో ఎదురుచూస్తున్న కల నెరవేరబోతుందని ఇది మన అందరి అదృష్టమని ఆయన అన్నారు. జగదభి రాముడు, నీలమేఘశ్యాముడు శ్రీ రామచంద్రుడు అందరి ఆరాధ్యదైవమనీ, ఆయనే మనకు ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహామూర్తి తో పాటుగా వేద పండితులు తిగుళ్ల విశ్వనాథశర్మ, కార్యక్రమం నిర్వాహక ప్రతినిధులు డా.భీమనాత్ని శంకర్, ఎన్నమనేని అశోక్ రావు, జిడిగె పురుషోత్తం, డా.వెంకటరాజిరెడ్డి, డా.ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, పద్మాకర్, సిరిసిల్ల శ్రీనివాస్, పురుషోత్తమ రావు, సంపూర్ణ చారి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట లారీ యజమానుల ధర్నా

**- పార్కింగ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట లారీ యజమానులు శుక్రవారం ధర్నా చేపట్టారు. తమ లారీలు పార్కింగ్ చేయుటకు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గతంలో విరుపాక్షి గార్డెన్స్ ఎదుట పార్కింగ్ స్థలం ఉండగా అక్కడ అమరవీరుల స్తూపం పార్క్ నిర్మాణం కోసం స్థలం కేటాయించారన్నారు. అక్కడి నుండి మ్యాంగో మార్కెట్ కు పార్కింగ్ స్థలం మార్చారన్నారు. ఇప్పుడు అక్కడి నుండి కూడా అధికారులు ఖాళీ చేయాలని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ లారీలతో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తున్నామని, తమకు అంతగా గిట్టుబాటు కాకున్నా పి డి ఎస్ రైస్, వరిధాన్యం చేరవేస్తూ ఉన్నామన్నారు. జగిత్యాలలో 200 లారీలు ఉండగా వీటికోసం శాశ్వతంగా పార్కింగ్ స్థలం కేటాయించాలని, లేకపోతే రోడ్డుపైనే లారీలు నిలిపే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఈ నెల 22 న సెలవు ప్రకటించాలి

**సూర్య జగిత్యాల టౌన్**



ఈనెల 22 సోమవారం రోజున అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్టాపనోత్సవం సందర్భంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా ఆరోజు పండుగ వాతావరణం ఉంటుంది కావున సెలవు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి గడ్డం మైపాల్ రెడ్డి మండల నాయకులు రఘునందన్, రజనీకాంత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్లకుంట గ్రామం లో శుక్రవారం రోజు జరిగిన కృతజ్ఞత ర్యాలీలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల అభున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు.పాలనలో మార్పు కోరుతూ ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో 6లక్షల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఉభి లోకి నెట్టిందని అన్నారు.పేదల అభున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కోరుకుంటుందని,ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటు ప్రజల భగొగులు చూస్తానని అన్నారు. కట్లకుంట లింక్ రోడ్డు పూర్తి చేస్తామని,మేడిపల్లి మండల కేంద్రము లో జూనియర్ కాలేజీ మంజరికి కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా భరణి నక్షత్ర పూజలు

**- యమధర్మరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భరణి నక్షత్ర పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు భరణి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, ఆయుష్యసూక్తం తో అబిషేకం, ఆయుష్య హెూమం, హారతి, మంత్రపుష్పం ఇత్యాది కార్యక్రమంలు అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భరణి నక్షత్ర పూజలో ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని యమధర్మరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనభట్ల దినేష్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సూపరింటెండెంట్ ద్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, నేరెళ్ల విజయ్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్, ప్రదీప్ కుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశం కొరకు గడువు పొడిగింపు

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ఈ నెల 20వరకు పొడిగించినట్టు జగిత్యాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పొలిపాక సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు పదవతరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు.5వ తరగతి ప్రవేశం కోసం100 రూపాయలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు 200రూపాయల ఫీజు ఉంటుందని తెలిపారు. 5వ తరగతి ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 1గంటవరకు ప్రవేశ పరీక్ష ఉంటుంది తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం గ్రామములో గత 15 రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన దూడ సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి శాంత కుమారి శుక్రవారం పరమార్శించి రూ. 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎదులాపురం మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు అశోక్, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.




## భక్తిశ్రద్ధలతో ఐదు దీపాలు వెలిగించాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



ఈ నెల 22 రోజున అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతుందని ఈ సందర్భంగా సోమవారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఐదు దీపాలు వెలిగించాలని లక్ష్మి అపార్ట్మెంట్ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ కోరారు. శుక్రవారం శ్రీ సీతరాములవారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, అపార్ట్మెంట్, 23వ వార్డులోని ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అట్టి అక్షింతలను ఇంటిల్లిపాధి తమ తలమీద చల్లుకొని ఆ భగవంతుని ఆశీర్వాదం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా సహా వ్యవస్తా ప్రముఖ్ గట్ల శివకుమార్,గంగుల రాజ్ కుమార్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మినారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు సుధావేణి మహేష్,పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్,జక్కుల జగదీశ్వర్,బారాస నాయకులు గడ్డం మధు,కటకం వినయ్,వేముల నాగరాజు,సిరిపురం గణేష్,మ్యాకల సూర్యప్రకాష్,ప్రతాప్,శ్యామ్,ప్రశాంత్ మరియు అపార్ట్మెంట్ మహిళలు, శ్రీరామ భక్తులు,హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గంగణవేని మహేష్45 అనే యువకుడు గొర్లు మేపుకొంటు జీవిస్తున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిస కావటంతో భార్య మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని మందలించడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రోజు గొర్ల కొట్టం వద్ద గల చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు.మృతునికి ఒక కొడుకు,ఒకకూతురు.భార్య లక్ష్మి పిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ రవీందర్ రావు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కల్వకోటలో పోషణ అభియాన్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కల్వకోట గ్రామం లో శుక్రవారం రోజు వికసిత్ భారత్ సంకల్పయత్ర, పోషణ అభియాన్, అన్న ప్రాసన, అక్షర అభ్యాసం,ఓటరు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో జగిత్యాల జిల్లా జెడ్ పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.గ్రామ ప్రజలకు పథకాల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదే హన్మక్క,ఎంపీటీసీ రాజన్న,ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్,అధికారులు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ జట్టుకు జెర్సీలు అందజేత

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గ్రామానికి చెందిన మోతే రవితేజ క్రీడాకారులకు శుక్రవారం జెర్సీలు అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటీసి గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువకులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని క్రీడాల్లో రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మోతే భూమయ్య, పొన్నం భూమనందం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి సి ఎండి ని కలిసిన కాంట్రాక్ట్ కార్మికులు

**- గులాబి పూలతో శుభాకాంక్షలు - వేతనాలు పెంచాలని వినతి**

**-ఎస్సీకేఎస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్ - బి.మధు**

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించాలని నూతన సి అండ్ ఎండి బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులతో కలసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అలాగే నూతన సి%డ%ఎండి గారికి కార్మికులందరూ గులాబి పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్ - బి.మధు లు మాట్లాడుతూ కోల్ ఇండియాలో జెబిసిసిఐ లో చేసిన అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని, లేదా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అలాగే 2022 సెప్టెంబర్ లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా చేసిన అగ్రిమెంట్లోని మిగిలిన అంశాలు బోనస్ 20 శాతం చెల్లించడం, నర్సరీ



కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు, బోనస్ చెల్లించడం. చట్ట ప్రకారంగా రావాల్సిన పండగ, అర్జిత సెలవులు ఇప్పించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సీఅండ్ఎండి బలరాం నాయక్ వెంటనే 30 లక్షల ఇన్సూరెన్స్ కు సంబంధించి అలాగే ఈఎస్ఐ కుటుంబ సభ్యుల వైద్యానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే కార్మికులకు అందే విధంగా చేస్తామని, మిగతా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కార్మికుల సమక్షంలో తెలియజేయడం జరిగింది. వేతనాల పెంపుకై ప్రజావాణిలో దరఖాస్తుకు కదిలిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదులోని ప్రజావాణిలో దరఖాస్తు చేయడానికి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ...

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను 2021 జూన్ లో విడుదల చేసిన, సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వాటిని గెజిట్ చేయకుండా కాంట్రాక్టు కార్మికుల పొట్టలు కొడుతున్నారు. కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయడం వలన ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేదు. అయినా కార్మికుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన వెంటనే సానుకూలంగా స్పందించి జీవోలను గెజిట్ చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సరీ, ఎస్ అండ్ పిసి, బెల్ట్ క్లీనింగ్, సెల్ పికింగ్, రోడ్డు క్లీనింగ్, హౌస్ కీపింగ్, సివిక్ ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొనడం జరిగింది.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజ నరసయ్య

**సూర్య పెద్దపల్లి**



బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజ నర్సయ్య నియాకమ య్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి, నియోజక వర్గ ఇంచార్జులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొట్టే రాజు, మొలుమూరి చంద్రశేఖర్, తోట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ ని సందర్శించిన ఎంపీ సంజయ్

**సూర్య జమ్మికుంట**

సరస్వతి శిశు మందిరాలు చక్కటి విద్యతో పాటు దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు బోధిస్తున్నాయని ఎంపీ బండి సంజయ్ అన్నారు శుక్రవారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంట పాఠశాలను కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సందర్శించి విద్యార్థులతో మన సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు శిశు మందిరాలు చక్కటి విద్యతోపాటు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్నానని కొనియాడారు ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కు ఆత్మీయ సన్మానం జరిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి కార్యదర్శి ఆకుల రాజేందర్ ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య ప్రబంధకారిని అధ్యక్షులు శీలం శ్రీనివాస్ కార్యదర్శి దాసరి రవీందర్ దొంతుల రాజకుమార్ గర్రెపల్లి నిరుపారాణి సందిరి సారంగపాణి బుర్ర శివయ్య ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నా మున్సిపల్ కార్మికులు

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలో మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు శుక్రవారము మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ కార్మికులు అందరూ కలిసి మంగళ హారతులతో, పసుపు కుంకుమల తో బోనాలను అలంకరించి ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకునీ వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల మున్సిపల్ కార్మికులు అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. అందరం అనంతరం మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మరియు కార్మికులందరూ కలిసి వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్,అంగడి పురుషోత్తం,సంజీవ్, ఉన్నత అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి బాధితునికి అప్పగింత

**- రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్**

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగేపెల్లి గ్రామానికి చెందిన పోలు మధుకర్ దాదాపు 8 నెలల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్ పోయినదని (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. వారి యొక్క మొబైల్ ఫోన్ (సాంసంగ్) సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగింది. వెంటనే మొబైల్ ఫోన్ బాధితులను పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందజేయగలరని ఎస్ఐ తెలిపారు.

## ప్రమాదవశాత్తూ వ్యవసాయ కూలి మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు (32) అనే వ్యవసాయ కూలి శుక్రవారం అదే గ్రామానికి చెందిన మ్యాక రామ్ నర్సయ్య కు వ్యవసాయ కూలి పని వెళ్లి నారును వేస్తూ ప్రమాదవశాత్తూ బోర్ల బొక్కల పడి ఊపిరి ఆడక మృతి చెందారు. మృతునికి తల్లిదండ్రులతో పాటు భార్య రజిత కలదు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఇరవై రెండవ వార్డు లో గల బ్రహ్మం గారి ఆలయం మరియు ఇరవై మూడవ వార్డు ఎస్సారెస్పీ గార్డెన్ లో శుక్రవారము కేంద్ర ప్రభుత్వ వికాసి భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్ పీఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సిలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి 6000 చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని, అలాగె ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు, ఉజ్వల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందనీ,పలు రకాల పథకాలకు తెలపడం జరిగింది. ప్రతి ఒక్క పథకాన్ని నిరుపేదలకు అందాలని నరేంద్ర మోడీ ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, కలికోట శ్రీకాంత్, కోయల్కర్ లింగేశ్వర్, గోపినవేని రమేష్ యాదవ్, మరియు ఆర్బి బ్యాంక్ ఆఫీసర్స్, హెల్త్ డిపార్టుమెంట్, అంగన్వాడీలు, ఆర్పీలు,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి.

**- కాల్వ శ్రీరాంపూర్ తాహాసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశానుసారము నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహెద్ పాషా కోరారు. రాష్ట్ర ఎన్నికల అదేశాలనుసారం ఈనెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మండల పరిధి లో గల పోలింగ్ స్టేషన్ ల లో బూత్ లెవల్ అధికారులు చే నిర్వహించబడుతుందన్నారు. ఉదయం 9.00 గంటల ఉండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రజలు దీనిని సద్వినియోగపరుచుకోవాలని తాహాసిల్దారు సూచించారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలని ఆర్పీ ల వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో మెప్మాలో పనిచేస్తున్న ఆర్పి ల యొక్క పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెప్మా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత జూన్ మాసం నుండి నేటి వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చైర్మన్, కమిషనర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెప్మా సంఘ సభ్యులు పోట్టవర్తిని సుమలత,వెగ్యారపు రమ్య,రిజ్వానా బేగం,తీగుళ్ల జయసుధ, అనూష, జోష్ణలత,పల్లవి అనిత, రూప శ్రీ,అనూష, ఉమారాణి పాల్గొన్నారు.

## కుల సంఘాలకు ఎంపీ లాండ్స్ నిధుల మంజూరి

**- ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన భోగ శ్రావణి.**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ, మండ లంలోని పాల్ను కు సంఘా లకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ లాండ్స్ నుండి మంజూరైన నిధుల ప్రొసీడింగ్ కాపీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి కుల సంఘాల సభ్యులక్కు అందజేశారు. రాయికల్ పట్టణంలోని మండల స్థాయి స్వర్ణ కార సంఘ భవనానికి,అలాగే మైతాపూర్ గ్రామంలో ఎస్సీ మాల కుల సంఘం భవనానికి ఎంపీ నిధుల ద్వారా మంజురైన ప్రొసీడింగ్ కాపీలను భోగ శ్రావణి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల సంఘాల అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ నాయకులు మచ్చనారాయణ, కుర్మమల్లారెడ్డి, శ్రీకాంత్, ఆశాన్న, స్వర్ణకార జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మినారాయణ,సంఘఅధ్యక్షులు సంజీవ్, సంఘసభ్యులు గోపి,సత్యం,చారి, గన్నవరం గంగాదర్,శ్రీనివాస్, మైతాపూర్ ఎంపీటీసీ రాజనాల మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ,మండల ఐటీ సెల్ కన్వీనర్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ శివ నీతి రమ్య,దుంపల లలిత,దొంగ లింగారెడ్డి,కొల్లా రవి మరియు మాల సంఘ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రైతు బీమా ఐదు లక్షల ప్రొసిడింగ్ కాపిని అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య మల్యాల**



మల్యాల మండలం నూక పల్లి గ్రామానికి చెందిన రైతు ఎనగందుల గంగారం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా రైతు బీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల ప్రొసిడింగ్ కాపినిశుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగారం కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్ వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగఆనంద రెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి ముత్యంపేట మాజీసర్పంచ్ లంబడి పెల్లి సర్పంచ్ కట్కూరి తిరుపతియువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి కనకట్ల జలం మర్రి లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ నక్క అనిల్ దూడం రామాంజనేయులు వంశిధర్ ముద్దం శీను కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్లలో ప్రజల సమస్యలపై ఏనాడు పట్టించుకోని ఎంపీ బండి సంజయ్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌లు ఇక్కడ నేత కార్మికుల సమస్యలపై మొసలి ప్రేమను ఒలకపోస్తున్నారని కాంగ్రె స్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం కోల్పోయాక ప్రజల సమస్యలు గుర్తుకు వస్తున్నాయని, బండి సంజయ్‌కి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సిరిసిల్ల ప్రజలపై ప్రేమను ఒలకబోవస్తున్నట్టు పేర్కొ న్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శుక్రవారం స్థానిక శివనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి, ఖజానా దివాలా తీయించడమే కాక తన ఏకపక్ష నిర్ణయాలతో సిరిసిల్లలో నేత పరిశ్రమను కుంటు పడవేశారన్నారు. గతంలో నేత వృత్తిలో సాఫీగా జీవనం సాగిస్తుండగా వారి బతుకులు ఛిద్రం చేశారున్నారు. బతుకమ్మ చీరల పేరుతో నేతన్నలను బజారుపాలు చేసిన ఘనత కేటీఆర్ దేనని, బతుకమ్మ చీరల పథకం పుణ్యమా అని పరిశ్రమను కుంటు పడవేసి, కొందరు చేతుల్లోకి పరిశ్రమను నెట్టాడని, ఫలితంగా కాటన్ పరిశ్రమ అడుగంటిపోయిందన్నారు. డబ్బులు ఇస్తామంటూ ఎరగా చూపించి తన రాజకీయ అవసరాల కోసం నేత వర్గాలను వాడుకొని, ఎన్నికల్లో పబ్బం గడుపుకున్నాడన్నారు. ఆయనకు సిరిసిల్ల పై ఏమాత్రం ప్రేమ లేదని, సిరిసిల్ల మున్సిపాలిటీ నుండి రూ. 1.60 కోట్ల విద్యుత్ బిల్లులు బకాయిలు



పడితే వాటిని ఎందుకు చెల్లించలే దన్నారు. బిల్లులు చెల్లించలేక సిరిసిల్ల మున్సి పాలిటీ విద్యుత్ కనెక్షన్లను తొలగించారని, ఫలితంగా గురువారం పట్టణంలో లైట్లు వెలుగక అంధకారం అయిందన్నారు. సిరిసిల్ల పట్టణంలో పాఠశాలల్లో సైతం బిల్లులు చెల్లించక కరెంటు కట్ చేశారని అన్నారు. సిరిసిల్లలో 20 వేల మంది నేత కార్మికులు ఉన్నారని బండి సంజయ్ గగ్గోలు పెడుతున్నాడని, ఎంపీగా, కేంద్రంలో అధికారంలో ఉండి చేనేతను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి నూలుపై జీఎస్టీని విధించిన ఘనత బిజెపి ది కాదా అన్నారు. బండి సంజయ్ అప్పుడు నోరు ఎందుకు మెదపలేదన్నారు. ప్రైవేట్, సొంత సమస్యపై వస్త్ర పరిశ్రమ బందు పాటిస్తే కేవలం 45 రోజుల కాంగ్రెస్ పాలనలోనే వైఫల్యం చెందారని అంటున్నాడని, పరిశ్రమ ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. ఎంపీ ఎన్నికలు వస్తున్నా యని, ఎన్నికల స్టంట్ చేస్తున్నాడని, పరిశ్రమపై బండి సంజయ్‌కు ఆయనకు అవగాహన రాహిత్యం ఉందన్నారు. సిరిసిల్ల లో కేవలం ప్రత్యక్షంగా 4 నుంచి 5 వేలమంది కార్మికులు పనిచేస్తారని, మరో 4 నుంచి 5 వేల మంది పరోక్షంగా ఉపాధి పొందుతుండగా, 10 వేలకు మించి సిరిసిల్లలో కార్మికులు లేరని, అయినప్పటికీ వారిని కాపాడుకునే ప్రయత్నం చేస్తామని, ఆ బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. బతుకమ్మ చీరల బిల్లులు 250 కోట్ల బకాయిలు ఉద్దేశపూర్వకంగా చెల్లించకుండా కేటీఆర్ పెండింగ్ లో పెట్టాడని, ప్రభుత్వం మారినంత మాత్రాన ఈ బిల్లులు ఎటూపోవని బిల్లులు చెల్లించే బాధ్యత తమపై ఉందని వెల్లడించారు. సర్పంచుల గొంతులు కోసి ఇప్పుడు వారి సమస్యలపై గళం విప్పుతా నంటున్నాడని, ఇన్నాళ్లు పోలీసుల పహరాల మధ్య ఉండి సర్పంచులు ఇచ్చిన వినతి పత్రాలు సైతం తీసుకోలేదన్నారు. సర్పంచులతో అనేక అభివృద్ధి పనులు చేయించుకుని వారి మెడపై కత్తి పెట్టి స్మశాన వాటికలు, స్వచ్ఛభారత్, హరితహారం మొదలైన అభివృద్ధి పనులు చేయించుకొని బిల్లులు ఇవ్వలేదని, సర్పంచులు పుస్తెలు అమ్మి అప్పుల పాలయ్యారన్నారు. కేంద్ర నిధులు కూడా దారి మళ్ళించారని, వీటిని తట్టుకోలేక సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇన్నాళ్లు ప్రజాస్వామ్య హక్కులు, పౌర హక్కులు కాళరాసి సర్పంచుల విధులకు, నిధులకు ఆటంకం కలిగించారన్నారు. ఇన్నాళ్లు బండి సంజయ్ పెండింగ్ బిల్లులపై ఎందుకు నోరు మెదపలేద న్నారు. టెక్స్టైల్ పార్కు కోస%శీ% ఎంపీగా ఉన్న ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు చేపట్టారని, ఇక్కడ ఈఎస్ఐ, కేంద్రీయ కేంద్రీయ విద్యాలయాలు తీసుకోవస్తే వాటిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. పార్కులోని మగ్గాలు తరలిపోతుంటే కేటీఆర్, సంజయ్ లు ఎందుకు నోరు మెదపడం లేదని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, నాయకులు గడ్డం నరసయ్య, ఎల్ల లక్ష్మీనారాయణ, కాముని వనిత, సూర దేవరాజు, ఆడేపు చంద్రకళ, కల్లూరి చందన, గోనె ఎల్లప్ప లు పాల్గొన్నారు.



# సూర్య రాజన్న సిరిసిల్ల

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. సమ్మక్క జాతరకు తరలి వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ రాజన్న ఆలయంలో దర్శించుకోవడం అనవైతిగా ఉండటంతో భక్తుల రద్దీ గా మారింది. తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉరి వేసుకొని మహిళ బలవన్మరణం

**సూర్య ముస్తాబాద్**



ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్యకి పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెర్లుమద్ది గ్రామానికి చెందిన తొవిటి లక్ష్మి అనే మహిళ (55) గత కొద్దిరోజుల నుండి మానసిక స్థితి బాగలేదని , పిచ్చిగా ప్రవర్తిస్తూ శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్ప డింది. మృతురాలి కుమారుడు తొవిటి కార్తీక్ పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపాడు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**సూర్య కోనరావుపేట**



రాజన్నసిరిసిల్ల జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా ప్రతాప రామకృష్ణ మూడో సారి నియమాకమైన సం దర్భంగా శుక్రవారం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలబొకే అందజేసి ,శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోల కృష్ణస్వామి, బీజేవైఎం కోనరావుపేట మండల కార్యదర్శి మైలారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సాగర్ నీటినీ విడుదల చేయాలి

**సూర్య ముస్తాబాద్**



గంభిరావు పేట,ముస్తా బాద్, ఎల్లారెడ్డి పేట మండలాల వరప్ర దాయిని అయినటువంటి మనేరు చెరువు నీటి మట్టము తగ్గడము వలన, మల్లన్న సాగర్ నీటినీ ఎగువ మానేరుకు మల్లిస్తే రైతులకు పంట చేతికి అందుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ అన్నారు.దీని గురించి ప్రభుత్వ విప్ అయినటువంటి అది శ్రీనివాస్ ను కలిసి మల్లన్న సాగర్ నుండి వచ్చే నీటిని ఎగువ మానేరుకు తరలించాలని అది శ్రీనివాస్ కు లేఖ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఓరుగంటి తిరుపతి, తూపాకుల శ్రీనివాస్ గౌడ్, మిడి దొడ్డి దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని కలిసి రాజన్న లడ్డు ప్రసాదం అందజేత

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ నాయక్ ను శుక్రవారం నిలోజిపల్లి వార్డు సభ్యులు సింగిరెడ్డి బాలమల్లు, బోయినపల్లి మీసేవ నిర్వాహకులు ఆదిత్య మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసినారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి ఎస్సై శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళా

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల పరిధిలోని డ్రైవింగ్ లైసెన్స్ లేని గ్రామీణ యువతి, యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో మెగా లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నాట్లు ఎస్ఐ ఎస్.అశోక్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్.అశోక్ మాట్లాడుతూ డ్రైవింగ్ వచ్చి వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ చాలా ముఖ్యమన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారికోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ఇన్సూరెన్స్ ఏర్పాటు, మెగా లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుం దన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఈ నెల 26వ తేదీ సాయంత్రం లోపు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు, రెసిడెన్స్ తోవచ్చి పోలీస్ స్టేషన్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అద్భుత అవకాశాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బదిలీపై వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం. గతంలో పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు గసికంటి శ్రీనివాస్ లకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, మండల విద్యాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొల్లం శ్రీనివాస్,జలందర్,అల్తాఫ్ అహ్మద్, ఉపాధ్యా యులు నర్సింహారె,డ్డి శ్రీనివాస్ రావు,సత్యనారాయణ, తదితర ఉపాధ్యాయబృందం, సంఘ నాయకులు, ఎమ్ ఆర్ సి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

**సూర్య రుద్రంగి**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువును ఇరిగేషన్అ ధికారులు శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా నాగారం చెరువు తూం లీక్ అవుతుందని రైతులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాగారం చెరువు సమస్యను పరిష్కరించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం స్థానిక రైతులతో కలిసి ఇరిగేషన్ అధికారులు నాగారం చెరువును తూంను పరిశీలించి మరమ్మత్తకు గల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



విద్యార్థినులు, యువతులు, మహిళలు తమపై జరిగే వేధింపులను తలవంచుకుని భరించాల్సిన అవసరంలేదని, నిర్భయంగా షీ టీమ్స్ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్ పై అవగాహన కల్పించారు. బాలికలు పాఠశాలకు వచ్చీపోయే దారిలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు ఏదైనా వస్తువు ఇస్తే తీసుకోవద్దని, అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలిసినవారు, తెలియని వారు ఎవరైనా సరే వారి మాటల్లో, ఒంటిపై చేతులు వేయడం, తాకడం ఏదైనా తేడాగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. విద్యార్థినులు, మహిళలు, ఉద్యోగినులు తమపై జరిగే వేధింపులను షీ టీమ్స్ దృష్టికి తీసుకొస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. 100కు గానీ 8712656425 నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ రమాకాంత్, షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల ,సిబ్బంది ప్రియాంక, రామ దేవి,శ్రీధర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**- నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పని చేస్తాం** **- ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పని చేస్తామని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్యే విజయ రమణారావు లు పేర్కొన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ 28 లక్షల 68 వేల రూపాయల నిధులతో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను, ఆరెపల్లి గ్రామంలో రూ 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శాసనమండలి సభ్యులు తానపర్తి భాను ప్రసాద్ రావు తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ముందుగా గ్రామాలకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు సర్పంచులు, పాలకవర్గం, గ్రామస్తులు, మహిళలు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియా అని గ్రామల అభివృద్ధి కొరకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. రైతుల సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని అదేవిధంగా యాసంగిలో వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కాంటాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆరెపల్లి గ్రామ అభివృద్ధికి తనవంతుగా రూ 10 లక్షల సిసి రోడ్లు, మహిళా భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తాన న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భాను ప్రసాద్రా వు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభి వృద్ధికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలకు తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. ఆరేపల్లికి సిసి రోడ్ల నిర్మాణం కోసం రూపాయలు ఐదు లక్షలు నిధులు మంజూరు చేస్తానని హామీ



ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరేపల్లి గ్రామ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులకు, సహకరించిన వార్డు సభ్యులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ లు ఆరెల్లి సుజాత రమేష్, పొన్నమనేని దేవేందర్ రావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఓరుగంటి కొమురయ్య గౌడ్ బండ రవీందర్ రెడ్డి, ఈద సత్యనారాయణ రెడ్డి, ఎండి మునీర్,ఎండి సజ్జు, ఆడెపు రాజు, బుర్ర సదానందం, సుముఖం మల్లారెడ్డి, తులా మనోహర్ రావు, గాజనవేన సదయ్య, గోనే శ్యామ్, మాదాసి సతీష్, సుఖేందర్ రెడ్డి, వేమారెడ్డి, సబ్బని రాజమల్లు, గీస రాజు, గాజుల మోహన్, గరిడి అశోక్, మేడి అశోక్, రానవేన క్రాంతి, తిరుపతి, రమణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కల్తీకల్లు విక్రయిస్తున్న కేసులో ఒకరి అరెస్ట్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని గీతా పారిశ్రామిక సహకార సంఘం-1 తెల్లకల్లు డిపోకు చెందిన అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ ను కల్తీ కల్లు విక్రయిస్తూ ఇద్దరి మరణానికి కారణమైన కేసులో గురువారం రాత్రి స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. వివరాలకు వెళితే బుధవారం రాత్రి ఇక్కడి అడ్డగుంటపల్లిలోని నెంబర్ వన్ కల్లు డిపోలో కల్లు సేవించిన రమేష్, నవీన్ అనే ఇద్దరు స్నేహితులు కల్తీ కల్లు కు బలైన విషయం విధితమే. అయితే కేసులో నెంబర్ వన్ కల్లు డిపోకు చెందిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను అరెస్టు చేసి ఇంకా లోతుగా పోలీసులు విచారణ చేపడుతున్నారు. అయితే ఈ సహకార సంఘంలో ఎనిమిది మంది డైరెక్టర్లు ఉండగా వారిని కూడా రిమాండ్ కు పంపే ఆలోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. అసలు విషయానికి వస్తే తెల్లకల్లు వ్యాపారం చేసే వారు మత్తు కోసం ఆ కల్లు లో ప్రాణాంతకమైన రసాయనాలు కలుపుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. 10 లీటర్ల కల్లుకు 150 లీటర్ల నీళ్లు, మత్తు కోసం ఆల్ప్రోజోలం, డైజోఫాం, క్లోరో హైడ్రెడ్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలపడమే కాకుండా అమ్మోనియం మిశ్రమ రసాయనాలు, సోడా యాష్, కుంకుడుకాయ రసం వాడుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నామమాత్రపు తనిఖీలు, శాంపిల్స్ సేకరించి చేతులు దులుపుకోవడం అలవాటుగా మారింది. మరణాలు సంభవించినప్పుడు ఏదో హడావిడి చేసి ఆ తదుపరి మళ్లీ యధావిధిగా కల్తీకలు దందా నడిపిస్తారంటూ సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ చేస్తుండడం కొసమెరుపు.

## మాధకద్రవ్యాలను నిర్మూలించాల్సింది నేటి తరం విద్యార్థులే

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు "యాంటీ డ్రగ్ క్లబ్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు.**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించగలిగింది నేటితరం విద్యార్థులేనని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. యాంటీ డ్రగ్ క్లబ్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కళాశాలల్లో, పాఠశాల్లో విద్యార్థిని విద్యార్థులకు మాధకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం ద్వారా కలిగే అనర్థాల పట్ల యువతలో అవగాహన పెంపొందించడం కోసం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తో కలసి పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, వికాస్ డిగ్రీ కళాశాలలో ఏర్పటు చేసిన పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాల మీద దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వవిన్నూత కార్యక్రమాలు చేపడుతూ మత్తు పదార్థాల మీద అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే జిల్లాలోని అన్ని పాఠశాల, కళాశాల విద్యార్థులతో ఉపాధ్యా యులతో కలిసి యాంటీ డ్రగ్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు మరియు చెడు అలవాట్లను ప్రోత్సాహించే వారికి దూరంగా ఉండాలని అన్నారు.యాంటీ డ్రగ్ క్లబ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ మీద స్లోగన్ కాంపిటీషన్ ,వ్యాసరచన,డిబేట్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు.మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు ,చుట్టుపక్కల వారు ,స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని, డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం అని విద్యార్థులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోపంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి వారికి జిల్లా స్థాయిలో ప్రశంసాపత్రాలు, బహమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్,టౌన్ సి.ఐ రఘుపతి, ఎస్.ఐ రాజు,పాటశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని

# ఓటరు జాబితాలో నమోదు చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేస్తూ, పకడ్బందిగా ఓటరు జాబితాను రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శుక్రవారం ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లా డుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ను ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ రూపొం దించాలని పేర్కోన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 6, 2024న విడుదల చేసిన ముసాయదా ఒటరు జాబితా పై ప్రజల నుంచి జనవరి 22, 2024 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపోందించాలని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా, వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా, పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, చిరునామా ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వారిగా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో





బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి, ప్రజలు, ఓటర్ల నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆయన సూచించారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో మాట్లాడుతూ, జనవరి 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు పోలింగ్ బూత్ల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదుచేసుకునేలా చూడాలని, తప్పులు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బంధీ ఓటరు జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ మరియు హుజురాబాద్ అర్డిఓలు మహేశ్వర్, రాజు లు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎ.ఓ సుధాకర్,ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది పాల్గోన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ బిఎస్.లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ద్వారా చేపట్టాలిసిన కార్యక్రమాలపై జిల్లా స్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ బిఎస్ లత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించిన కార్యక్రమాలను, ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన శకటాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతి అధికారికి సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తరవాత మొదటిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని, ఖచ్చితంగా ఇంతకముందులా కాకుండా మార్పులు చేర్పులు ఉంటాయని అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య శాఖ, రవాణా శాఖ, పశు సంవర్ధక శాఖకు సంబంధించిన స్టాల్స్, ఉజ్వల, మహాలక్ష్మి, పోషణ్ అభియాన్, ఖాది బండార్, క్లీనింగ్, వేదిక అలంకరణ, తాగు నీటి సౌకర్యం, పారిశుద్ధ పనులను సంబంధిత అధికారుల మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు శాఖల వారీగా ఒక్కో శాఖకు ఒక్కరికి లేదా ఇద్దరు ఉద్యోగులకు మాత్రమే ఉత్తమ సేవల అవార్డు లిస్టు తయారుచేసి ఆయా శాఖలు అందించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జనవరి నెలలో ఎంతమంది వీధి బాలలను గుర్తించారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నేషనల్స్ కు వెళ్ళిన క్రీడాకారులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంత రావు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 21-01- 2024 ఆదివారం రోజున పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి సమావేశానికి కరీంనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు గంగుల కమలాకర్ , మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ వై. సునీల్ రావు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్ పాల్గొంటారు. కావున ఇట్టి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనగలరని కోరారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో స్వచ్ తీర్థ్

**సూర్య చొప్పదండి**



పురపాలక సంఘం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిబాబా మందిరంలో స్వచ్ఛ్ టీర్త్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ సాయిబాబా ఆలయంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని, వార్డు ఆఫీసర్లు, నెహ్రూ యువజన కేంద్రం పట్టణ అధ్యక్షుడు చల్ల అనూష్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## ఈనెల 20 21న జరిగే ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-తహసిల్దార్ రాణి**

**సూర్య ఇల్లందకుంట**



ఈనెల 20, 21వ తేదీ లలో నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందకుంట తాసిల్దార్ రాణి కోరారు. ఈ ప్రత్యేక క్యాంపు లలో ఇంటి చిరునామా, నియోజకవర్గ మార్పు ప్రస్తుతం నివాసం ఉంటున్న చిరునామాలకు మార్చుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. మరోసారి కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేకుండానే అదే ఓటును బదిలీ చేసుకోవాలని సూచించారు. అందుకోసం జనవరి 20 21 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య వీణవంక**



వీణవంక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపివోగా పనిచేస్తున్న ప్రభాకర్ గౌడ్ తండ్రి మరణించగా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, చదువు మహేందర్ రెడ్డి, పోతుల నర్సయ్య, సతీష్ గౌడ్, నాగిడి సంజీవ్ రెడ్డి, మర్రి స్వామి, ఆవాల గిరిబాబు, రామగుండం రాజ్ కుమార్, దుర్గం బిక్షపతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీపీ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో గురువారం ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎంపీపీ పావని వెంకటేష్ పరామర్శించారు. అనంతరం వనపర్తి ఈశ్వరయ్య దశ దిన కర్మ కోసం రూ.5000 లను ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా మచ్చర్ల సీతమ్మ మల్లయ్యకు 50 కిలోల బియ్యాని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూసవేన మల్లయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, బూర్గుల ఐలయ్య, మచ్చర్ల చంద్రయ్య, కిరణ్, రెనుకుంట్ల పూర్ణ శ్యామ్ సుందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్య హుజురాబాద్**

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ - 711 రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా డిఐఈవో జి. జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, అడ్మిషన్ లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎల్ఏ జిల్లా అధ్యక్షులు బండి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి జి. వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 21న వాకర్స్ ఆటల పోటీలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21 ఆదివారం రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ కు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేముల గోవర్ధన్ తెలిపారు. ఉదయం ఆరు గంటల నుండి వాకింగ్, రన్నింగ్, షాట్ పుట్, తాడు గుంజే ఆట వయస్సుల వారి నిమిత్తం పురుషులు, మహిళలకు వేరువేరుగా వయసుల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ లో సభ్య త్వం కలిగిన ప్రతి ఒక్కరు అర్హులని వారు అన్నారు. ఈ క్రీడల్లో వాకర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, కోశాధి, కారి మతిన్, శిల్పి శ్రీనివాస్, రాజేశం, వేణు, మండల యాదగిరి పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య శంకరపట్నం**



సూర్య తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణ పొందుతూ సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను శంకరపట్నం మండలం తాసిల్దార్ జోగిని పల్లి అనుపమ, శుక్రవారం స్థానిక కార్యాలయంలో వారి చేతుల మీదేగా ఆవిష్కరించారు, ఈ ఆవిష్కరణలో భాగంగా నయాబ్ తాసిల్దార్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్ ఐ లు లక్ష్మణ్ రెడ్డి, తోట అరుణ, మండల సూర్య దినపత్రిక రిపోర్టర్స్ దామేర సతీష్, పాల్గొన్నారు.

## తిరుమలపూర్‌లో వికసిత భారత సంకల్ప యాత్ర

**సూర్య గొల్లపల్లి**



ప్రపంచంలో అతిపెద్ద ప్రజా స్వామ్య దేశమైన భారత దేశం లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాబోవు రోజుల్లో భారత్ ను అభివృద్ధి చెందిన దేశం గా మార్చేందుకు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించారని వికసత భారత్ సంకల్ప యాత్ర ధర్మపురి నియోజకవర్గ అంబాసిడర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం అన్నారు గొల్లపల్లి మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో వికసిత భారత సంకల్ప యాత్రలో పాల్గొన్న ఆయన శుక్రవారం మాట్లాడు తూ 21వ శతాబ్దంలో దేశానికి అవసరమైన ఆర్థిక సంస్కరణల వేగవంతం ఫలితమే ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిం చిందని రానున్న రోజుల్లో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మన భారత్ ను తయారు చేస్తామని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు గత పది సంవత్స రాల క్రితం ఉగ్రవాద బాధిత దేశంగా ఉన్న మన దేశాన్ని ఉగ్రవాద చర్యల రహిత దేశంగా ఏ ఉగ్రవాద సంస్థ కూడా భారత్ పై కన్నెత్తి చూడడానికి సాహసం చేయని స్థితికి మన నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభు త్వం పని చేస్తోందన్నారు దేశంలోని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయికి చేరవేయడం కోసమే వికసిత భారత సంకల్పయాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వివిధశాఖలకు చెందిన ప్రభుత్వాధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, సర్పంచ్ సిద్దెంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేర కిషోర్, ,దాసరి మల్లయ్య,భీమ మహేష్,నరేష్,శ్రీధర్,రవి, బాలయ్య, లచ్చన్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సైకిల్ పై 'ఛలో అయోధ్య'

## -సైకిల్ యాత్రను ప్రారంభించిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ:ప్రతిష్ట నేపథ్యంలో కరీంనగర్ యువకులు కరీంనగర్ నుండి అయోధ్యకు సైకిల్ పై వెళ్లేందుకు సిద్ధమయ్యారు. నగరానికి చెందిన మంగ వంశీ కృష్ణ, ఆదిత్య అనే ఇద్దరు యువకులు ఈరోజు బండి సంజయ్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సైకిల్ యాత్రను ప్రారంభించారు. రాత్రి వేళల్లో మంచు కురిసే అవకాశమున్నందున జాగ్రత్తగా వెళ్లాలని, వీలైనంత మేరకు పగటిపూటే సైకిల్ యాత్ర కొనసాగించాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు .శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల కొరకు ముందుగానే ఆయా శాఖల అధికారులు సమీక్షించుకోని పనులు చేపట్టాలని, ఎక్కడ ప్రోటోకాల్ ఉల్లాంఘన జరగకుండా చూసుకోవాలని అన్నారు. కుర్చీలు , మంచినీరు తదితర ఇబ్బందులు లేకుండా చుసుకోవాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వీప్ అవగాహన మరియు ప్రభుత్వం ద్వారా విద్యావ్యవస్థలో కల్పిస్తున్న సౌకర్యాలపై పిల్లల ద్వారా లఘు కార్యక్రమాలను నిర్వహించేలా ప్రాదాన్యతను ఇవ్వాలని, వివిధ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాలన్ని ప్రణాళిక బద్దంగా జరిగేలా చూసుకోవాలని పేర్కోన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ఇతర కార్యక్రమాలలో ఎక్కడా ప్లాస్టిక్ బాటిల్స్ వాడకూడదని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు మహేశ్వర్, రాజు, డిఆర్డిఓ శ్రీలత, సిపిఓ కొమురయ్య, వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్, డిడబ్ల్యుఓ సరస్వతి, వైద్యాధికారి లలితాదేవి, పోలీస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ముగ్గురు దొంగలను పట్టుకున్న పోలీసులు

**సూర్య మెట్‌పల్లి టౌన్**



మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలోనీ ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నట్లు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారము డీఎస్పీ కార్యాలయంలో దొంగల అరెస్ట్ చూపిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణానీకి చెందిన షేక్ హైదర్ మరియు నిజామాబాదు జిల్లా మోర్తడ్ కు చెందిన ఎర్ర వెంకటి, కొర్వ సంతోష్ అను ముగ్గురు వ్యక్తులు గత ఆరు నెలల కిందట జైల్లో పరిచయం జరిగింది. జైలు నుంచి విడుదలై వచ్చాక డబ్బులు సులభంగా సంపాదించాలని ఆలోచనతో దేవాలయాల్లో దొంగతనం చేయాలని అనుకుని పై ముగ్గురు వ్యక్తులు కలిసి గత రెండు నెలల కిందట మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో గల సాయిబాబా దేవాలయంలో హుండీ ఎత్తుకెల్లార్. అలాగే పదిహేను రోజుల కిందట కోరుట్ల పట్టణంలోని ఎల్లమ్మ గుడిలో హుండీ ఎత్తుకెళ్లినారు. ఆ తర్వాత రోజు ఇబ్రహీంపట్నం మండలం గోధురు గ్రామం లోని పోచమ్మ గుడి లో హుండీ పగలగొట్టి బంగారం,వెండి ఎత్తుకెళ్లినారు. అనంతరం నాలుగు రోజుల కిందట కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలోని వాగు ఒడ్డున ఉన్న రామాలయం గుడిలో హుండీ పగలగొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లినారు. ఆ తర్వాత రోజు మెట్ పల్లి మండలంలోని రామలచక్కపేట గ్రామం లోని శివాలయం, జగ్గాసాగర్ గ్రామంలోని రామాలయం, గంగమ్మ దేవాలయం, ఆత్మనగర్ గ్రామంలోని మల్లన్న గుడి, హనుమాన్ గుడిలో తాళాలు పగలగొట్టి వెండి మరియు బంగారు వస్తువులు అలాగే హుండీలు పగలగొట్టి నగదును ఎత్తుకెళ్ళారు. ఈ వరుస దేవాలయాల దొంగతనాల దృష్ట్యా మెట్పల్లి సీఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్సై, మెట్ పల్లి ఎస్సై రెండు టీములుగా ఏర్పడి నమ్మదగిన సమాచారం మేరకు దొంగతనాలకు పాల్పడుతున్న పై ముగ్గురు వ్యక్తులను ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టుకున్నామని తెలిపారు.వారి నుండి నగదు 9000/-,ప్యాషన్ ప్రో ద్విచక్రవాహనం , వెండి 14 తులలు, కొంకి(తాళాలు పగల గొట్టడనికి) స్వాధీనం చేసుకున్నామాని అన్నారు.అనంతరం దొంగలను పట్టుకోవడంలో చకచక్యం ప్రదర్శించిన కానిస్టేబుల్ కిరణ్, సంతోష్ లకు రివార్డ్ లను మెట్ పల్లి DSP రవీందర్ రెడ్డి అందచేశారు.



## ఈ నెల 22న రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

**సూర్యరాయికల్**



గత ఐదు వందల సంవత్సరాలుగా నాన్చుతూ వస్తున్న అయోధ్య సమస్య కు దేశ సర్వోన్నత న్యాయస్థానం తమ తీర్పు ద్వారా పరిష్కారం చూపడంతో, శ్రీరామ తీర్థ క్షేత్ర సమితి ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరామ భక్తుల విరాళ భాగస్వామ్యం తో భవ్యమైన రామమందిరం నిర్మితమై ఈ నెల-22 శ్రీరామ చంద్ర ప్రభువు విగ్రహ మూర్తికి దేశ ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రాణప్రతిష్ట జరుగనున్న నేపథ్యంలో తెలంగాణ లో అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఈనెల-22 సోమవారం సాధారణ సెలవు దినంగా ప్రకటించి న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన సవినయంగా కోరుతూ అత్యవసర వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా కులమతాలకు అతీతంగా అంగరంగవైభవంగా తమ ఇండ్లను,ప్రార్థన మందిరాలను అలంకరించుకొని,దేవాలయాలకు పోయి దేవాలయాల్లో,ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని దీపావళిలా పండుగ వాతావరణంగా అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలు దేశమంతా,రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామములో పాతకాక్షలతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో కేసు నమోదు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామానికి చెందిన మేకల నరసయ్య పై అదే గ్రామానికి చెందిన మేకల మహేష్ తండ్రి బాలయ్య అను వ్యక్తి పాత కక్షలు మనసులో పెట్టుకొని మధ్యాహ్న సమయంలో నరసయ్య పొలం వద్దకు వెళ్లగా మహేష్ పార తో దాడి చేసినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## స్నేహిత ప్రోగ్రామ్ గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల లో శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించిన "స్నేహిత" కార్యక్రమం ప్రభావవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా చురుగ్గా అమలవుతున్న ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి, చెడుల గురించి అవగాహన కల్పించడంపై దృష్టి సారించింది. మండల స్థాయి ప్రభుత్వ అధికారులు డాక్టర్ మహోన్నత పటేల్, ఎంఓ శిరీష, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రోహిణి, డిడబ్ల్యుఓ శివరంజని, పిఎస్ లక్ష్మణ్, ఏజి ఏఈఓ కరుణ, విఓఏ సావిత్రి, ఎంపిహెచ్ఏ గ్రామ పెద్దలతో సహా విశిష్ట అతిథులు మంచి టచ్ చెడు టచ్ అవగాహన యొక్క ప్రాముఖ్యతపై విలువైన అవగాహనలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు బి. వేణుమాధవ్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం, స్వీయ రక్షణపై కీలకమైన జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సహకార ప్రయత్నంగా ఉద్దేశించబడిన ఈ "స్నేహిత" కార్యక్రమం స్వీయ రక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థుల అవగాహనను పెంచింది. విద్యార్థుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి యుపిఎస్ మాచనపల్లి యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తూ, వ్యక్తిగత భద్రతపై ఉన్నతమైన అవగాహనతో ఈ సెషన్ పిల్లలను సన్నద్ధం చేసింది.

## ఎస్ఐని కలిసిన మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్

**సూర్య వీణవంక**



ఎస్ఐ వంశీకృష్ణ ఇటీవల బదిలీలో భాగంగా వీణవంక మండల కేంద్రానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పత్తి సమ్మిరెడ్డి మర్యాద పూర్వకంగా ఎస్ఐ ని కలిసి శాలువాతో సన్మానించారు.

## ఎస్ఐ వంశీకృష్ణని సన్మానించిన మాజీ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి బదిలీలో ఎస్ఐ వంశీకృష్ణ ఇటీవల వచ్చారు. కాగా మాజీ సర్పంచ్ మధుకర్, దుర్గం బిక్షపతి, బండారి రమేష్ లు ఎస్ఐ వంశీకృష్ణను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా జొర్రీగా వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా మంతెన నరేష్, మానుక మహేష్,ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి తిరుపతి, కోశాధికారిగా పారుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా మ్యాకల భూమయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాలుక సత్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని మద్ది మల్ల గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భూపేందర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకులో అకౌంట్ తీసుకుని డిజిటల్ సేవలను ఉపయోగించుకోవాలని, బ్యాంకులో డబ్బులను పొదుపు చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జజ్జర కనకవ్వ, స్థానిక ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీర్ణపల్లీ మండల ఎస్ఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ

**సూర్య వీర్ణపల్లీ**



వీర్ణపల్లీ మండల ఎస్ఐగా జిల్లెళ్ల రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,మత్తు,తదితర వాటిపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయాలన్నారు.వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.

## సర్కార్‌బడిలో అంగన్వాడీ కేంద్రానికి తరగతి గదినివ్వాలి

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి సెంటర్ నిర్వహణకు తరగతి గదిని ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లు కోరుతున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో నాలుగు అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి. ఇందులో మూడు అంగన్వాడీ లు అద్దె భవనాల్లో అరకొర వసతులతో కొనసాగుతున్నాయి. ధర్మారం హామ్లెట్ విలేజ్ రాంనగర్ లోని ప్రైమరీ స్కూల్లో ఓ అంగన్వాడి నడుస్తుంది.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పాత గదులను కూల్చడంతో అద్దె భవనానికి మారింది .హై స్కూల్లో చాలా వరకు గదులు ఖాళీగా ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి అందులో ఒక గదిని అంగన్వాడీ కేంద్రానికి కేటాయించాలని గ్రామస్తులు, అంగన్వాడి టీచర్లు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణ, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి పెద్ద పెల్లి ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎఫ్ సి ఐ గోడౌన్లలో సిబ్బందికి శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఆలోచనత్మకంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ సి ఐ మేనేజర్ చంద్రమోహన్, ఫైర్ సిబ్బంది మనోహర్ సంతోష్ శ్రావణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు

**సూర్య వీర్నపల్లి**



జడ్.పి.హెచ్.ఎస్ వీర్నపల్లి పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలపైన ఆంటీ డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఎస్ఐ రాజిరెడ్డి, కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డ్ నరసయ్య,, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి తదితరులుపాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మరియు పట్టణాలలోనీ ఇళ్ల వద్ద పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా తన గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం గ్రామ, వార్డు సందర్శనలో ఎక్కువగా విద్యుత్ సమస్యలు వస్తున్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే అందుబాటులో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఆదేశించారు. అలగే నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గంలోని నాయకులు తమ గ్రామాల్లో మరియు పట్టణాలలో ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ శాఖ అధికారులకు వివరించగా, ఎమ్మెల్యే సంజయ్ పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీపీ మారుసాయిరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు మరియు ముఖ్యమైన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న తిప్పాయపల్లి కార్యదర్శి

## - ఈయన మోనార్క్ ఎవరి మాట వినడు - గతంలో ఈయన పై పలు ఆరోపణలు ఫిర్యాదులు

**సూర్య కొడిమ్యాల:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లో గ్రామ పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న బాలే బుచ్చయ్య వ్యవహార శైలి పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అనుగుణంగా శు క్రవారం రోజు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాలిక సమావేశం ను తిప్పాయపల్లి గ్రామం లో మధ్యాహ్నం నిర్వహించాల్సి ఉండగా ఆదేశాలను తుంగలో తొక్కి ఉదయం పూట నిర్వహించారు. ఈ సమావేశం గురించి గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కనీసం చాటింపు కూడా చేయలేదు. ఈ సమావేశం నకు కేవలం గ్రామ పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, అంగన్ వాడి సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు. ఈ సమావేశం నకు గ్రామ ప్రజలకు సమాచారం ఎందుకు ఇవ్వలేదు. ప్రజలు ఎందుకు పాల్గొనలేదు అని సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శి నీ సమచారం ను అడగగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పారు.సమావేశం లో పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ ఆదాయ వ్యయాలు మాత్రమే చదివి సమావేశం ను ముగించారు. ప్రభుత్వం ఆదేశాలు అనుగుణంగా గ్రామ సభ నిర్వహించి ఈ



సమావేశం లో గ్రామ%శీ% లో రానున్న రోజులలో అభివృధి కార్యక్రమాలు ఏ విధమైన వి చేసుకోవాలి గ్రామం లో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే మార్గాలను అన్వేషించాలి. ప్రభుత్వానికి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాలికలు పంపాలి. కానీ ఇక్కడ మాత్రం వింత పరిస్థితి. అంతే కాకుండా మండల అధికారులకు ఎలాంటి సమా చారం లేకుండా తన స్వంత పనుల కోసం గ్రామాన్ని వదిలి మధ్యా హ్నం కాక ముందే వెళ్ళిపోయారు. ఇలా ఉన్నత అధికా రులకు సమాచారం ఇవ్వ కుండా విధులకు గైర్హాజరు కావడం, చాలా సార్లు మధ్య లోనే వెళ్లిపోవడం జరిగింది. ఈ సమా చారం ను ఎంపీడీఓ పద్మజ దృష్టికి తీసుక వెళ్లగా వారు వెంటనే స్పందించి పూర్తి సమచారం ను తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారి తిప్పాయపల్లి గ్రామానికి స్వయంగా వారు వెళ్లి పూర్తి సమాచారం ను తెలుసుకున్నారు. తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య పై గతం లోనే పలు ఫిర్యాదులు, ఆరోపణలు వచ్చాయి. ఈయన రూటే సెపరేటు గా మారింది. గ్రామం లోని స్థానిక ప్రజలు వీరి వద్ద కు వచ్చి గ్రామానికి సంబందించిన పలు విషయాల గురించి అడిగిన వారి పై దురుసు గా ప్రవర్తించడం అనేక సందర్భాలలో జరిగింది. ఈయన పై పలు సందర్భాలలో అవినీతి అక్రమాల ఆరోపణలు పై అధికారులకు ఫిర్యాదులు కూడా వెళ్ళాయి. ఈయన పై అనేక ఆరోపణలు ఫిర్యాదులు వచ్చినా కూడా జిల్లా అదికారులు స్పందించి చర్యలు తీసుకోక పోవడం వల్ల డిపివో, డిఎల్ పివో ల పై పలు అనుమానాలు వచ్చాయి. జిల్లా అధికారులను మేనేజ్ చేసుకోని ఈయన ఆగడాలకు ఎదురు లేకుండా చూసుకుంటున్నారు. అని గ్రామ ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఈయన పై అనేక ఆరోపణలు,ఫిర్యాదులు, వచ్చినప్పటికీ జిల్లా అధికారులు, చర్యలు తీసుకోక పోవడం వల్ల డిపివో, డిఎల్ పివో లకు పెద్ద మొత్తం లో ముడుపులు ముట్టుతున్నాయి అని అందుకే జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు అని పెద్ద ఎత్తున తిప్పాయపల్లి గ్రామ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తన విధుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇకనైన జిల్లా అధికారులు ముఖ్యంగా డిపివో, డిఎల్ పివో అదికారులు స్పందించి తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య పై చర్యలు తీసుకుంటారా లేక మళ్ళీ పైరవీలకు, ముడుపులకు తలొగ్గి యదావిధిగా మౌనంగా ఉండిపోతారా. అని తిప్పాయపల్లి గ్రామ ప్రజలు గ్రామం లో విస్తృతంగా చర్చించుకుంటున్నారు.

# అటహాసంగా జరుగుతున్న అంతర్జాతీయ చదరంగ పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలోకరీంనగర్ నగరంలోని వైశ్య భవన్ లో శుక్రవారం నుండి ఫస్ట్ కరీంనగర్ ఆల్ ఇండియా బిలో 1600 ఫీడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభ మైంది. ఈ పోటీల ప్రారంభం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ మాట్లాడుతూ మేదస్సు పెంపొందించే క్రీడా అని పేర్కొన్నారు చిన్నారులు ఈ క్రీడను అలవర్చుకోవడం వల్ల వారి ఐక్యు లెవెల్ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు తద్వారా వారు చదువులో చాలా అగ్రస్థానంలో నిలుస్తారని, మంచి క్రమశిక్షణ అలవరుతుందని తెలిపారు. కరీంనగర్లో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నటువంటి అంతర్జాతీయ బిలో 1600 ఫీడ్ రేటింగ్ చదరంగ పోటీలకు మా వైశ్య భవన్ వేదికగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. గత అక్టోబర్లో అంతర్జాతీయ ఓపెన్ చదనంగా పోటీలను విశ్వనాథ్ అకాడమీ ఆధ్వర్యంలో వైశ్య భవన్ లోనే నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం కన్న కృష్ణ మొదటి ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. అకాడమీ మరియు టోర్నీ నిర్వాహకులు అంతర్జాతీయ బ్రాంజ్ మెడల్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ విన్నర్ విశ్వనాథ్ అకాడమీ కోచ్ మాట్లాడుతూ కరీంనగర్లోని క్రీడాకారులు మరియు గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సహించే విధంగా రెండు అంతర్జాతీయ చదరంగం క్రీడా పోటీలను కరీంనగర్లో నిర్వహించామన్నారు అంతర్జాతీయ స్థాయిలో చిన్నారులను తీర్చిదిద్దాలని ఉద్దేశంతో జ్యోతి నగర్ లోని విశ్వనాథ్ అకాడమీ నిర్వహిస్తున్నామని తెలిపారు కరీంనగర్లో వచ్చేసి అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్తులో మరిన్ని పోటీలను నిర్వహిస్తామని తెలిపారు ఈ పోటీలలో భాగంగా 11 రాష్ట్రాల నుండి 300 మంది చదరంగ క్రీడాకారులు పాల్గొన్నారు. వందమంది అంతర్జాతీయ రేటెడ్ క్రీడాకారులుపాల్గొన్నారు ఈరోజు మూడు రౌండ్ల పాటు పోటీలు జరిగాయని అందులో విశ్వనాథ్ కన్నం,అరగొండ మోహన్, పవన్ సి, మహేందర్ బి, గౌరీ చందర్ ముందంజలో ఉన్నారని ఫైడ్ ఆర్బిటర్ సంజయ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్ అంతగిరి రాజేంద్రప్రసాద్, అకాడమీ కోచ్ కొప్పర్తి శివయ్య, కే జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ ప్రారంభం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామ నూతన పంచాయతీ కార్యాలయాన్ని శు క్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా .వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవం చేసినందుకు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని,ప్రజల కోసం ఎప్పుడు ఆలోచించి వారి సమస్యల పరిష్కారం విషయంలో ఎప్పుడు ముందుండే వారు జీవన్ రెడ్డి ,లక్ష్మణ్ కుమార్ అని,రోడ్ల విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధులు కటాయించడం జరుగుతుందని,గత ప్రభుత్వం ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించలేదనీ,నేను ఎంపిగా ఉన్న సమయంలో ధర్మపురికి నిధుల విషయంలో పలుమార్లు లక్ష్మణ్ కుమార్ తో చర్చించడం జరిగిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, ఈ సందర్భంగా తెలిపారు.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. కొండాపూర్ గ్రామానికి నాతో అభినవ సంబంధం ఉందని,నన్ను ఎప్పుడు ఒక కుటుంబ సభ్యుడిగానే గ్రామస్థులు భావించేవారనీ,ఈ గ్రామానికి సంబందించిన రోడ్ల విషయంలో,సాగు నీరు అందించే విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడటం, జరిగిందని,కొండాపూర్ గ్రామానికి ఎప్పుడు ఏ అవసరం తన దృష్టికి తీసుకురావాలని,తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.తన రాజకీయ జీవితానికి అంకురార్పణ జరిగింది కొండాపూర్ గ్రామం నుండేనని,లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా ఈ స్థాయిలో ఉండటానికి ఎంతో శ్రమించారని,ధర్మపురి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగణ బట్ల దినేష్,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి,గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, గురువారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,ఎంపీపీ లక్ష్మి,ఎంపిటిసి జాడి సుజాత రాజేశం, సర్పంచ్ లు అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం యువత సద్వినియోగం చేసుకోవాలి

## - ముత్తారం తాహశీల్దార్ బి రాజేశ్వరి

**సూర్య ముత్తారం**



ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. 18 సంవత్సరాలు నిండిన, యువతి, యువకులకు ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకొని వ్యక్తుల కోసం జనవరి 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ముత్తారం మండల తహశీల్దార్ బి.రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 20, 21శని వారం, ఆదివారం రోజున ముత్తారం మండలంలోని 25 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, జనవరి, 01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం నెంబర్ 6 ద్వారా, సవరణల కోసం ఫారం నెంబర్ 8 ద్వారా, తొలగింపు కోసం ఫారం 7 ద్వారా, దరఖాస్తులను నింపి సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని, ఓటర్లు ఒకే చోట తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 (43 ఆఫ్1950),లోని సెక్షన్ 31 ప్రకారం, ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే 1సం.వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు అయినట్టైతే, మీరు నివసించని చిరునామా నుండి మీ ఓటును తొలగించడానికి ఫారం-7 ఉపయోగించి ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మీరు ప్రస్తుత నివసిస్తున్న చిరునామాలో ఓటరు జాబితాలో పేరు అలాగే ఉంచుకోవచ్చు అని పేర్కొన్నారు.

# గుండారం సమ్మక్క సారక్క జాతర చైర్మన్ గా శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం సమ్మక్క సారమ్మ జాతర కమిటీ చైర్మన్ గా పిడుగు శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గుండారం గ్రామం లోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు కమిటీని నియమించుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు, ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి, మాజీ సర్పంచ్ పిడుగు నర్సయ్య, ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, గాదె అనురాధ సదయ్య, అడబాల చంద్రయ్య, ఆకుల గట్టయ్య, జంగిలి అంజి, దండ కిషన్, బొంతల ఓదెలు తో పాటు పిడుగు శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా గుర్రాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా గుండా నర్సయ్య, కోశాధికారిగా, జాయింట్ సెక్రటరీగా జంగిలి కనకయ్య, బోస్కుల కుమార్, సలహాదారులుగా గుర్రాల రాంపాల్, దామెర లింగయ్య, జంగిలి పోచాలు, దామెర దేవయ్య, అబ్దుల్ రఫీక్ తోపాటు సభ్యులుగా గుర్రాల శ్రీకాంత్, గోగుల అజయ్, నల్లగొండ అభిరామ్, తంగళ్ళపల్లి నరేష్, రాచకొండ అంజి, పిడుగు రమేష్, గరగంటి రాకేష్, ఆకుల నారాయణ, దాన రాంజీ, బాణాల కుమార్, ఆకుల రమేష్, బోయబోతుల శంకర్, గుర్రాల రాకేష్, కందుల మారుతి, పిడుగు అనిల్, ఆకుల అజయ్, వడ్లకొండ అరవింద్, విష్ణు, రాచకొండ మారుతి, పిడుగు వేణు, నంది హరీష్, దామెర అనిల్, పిడుగురాళ్ల అజయ్, నంది రమేష్, నంది నరేష్, దామెర చరన్ తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు. కాగా బుధవారం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని చైర్మన్ పిడుగు శంకర్ తెలిపారు. ఫిబ్రవరి 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు సమ్మక్క జాతర నిర్వహించబడుతుందని, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

# ఎక్సైజ్ సీఐని వెంటనే సస్పెండ్ చేయండి

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీకల్లు ఏరులై పారుతున్నా నియంత్రించడంలో స్థానిక ఎక్సైజ్ సీఐ పూర్తిస్థాయిలో ఫెయిల్యూర్ కావడం జరిగిందని, కల్తీకల్లుతో ఇద్దరి మృతికి కారకుడైన సదరు ఎక్సైజ్ సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కల్తీకల్లు విక్రయిస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ ఏఐవైఎఫ్ నాయకులు ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ నిషేధిత డైజోఫామ్, అల్ఫాజలం లాంటి మత్తు పదార్థాలు కల్లు లో కల్పిన సొసైటీ సభ్యులందరిపై క్రిమినల్, అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేసి, కల్తీకల్లు బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరారు. నీరా, కల్లు అమ్మడానికి సొసైటీల పేరుతో అనుమతులు పొంది ఆర్థిక దురాశతో నిషేధిత డైజోఫామ్, ఆల్ఫాజోలం, క్లోరోఫామ్ వంటి మత్తు పదార్థాలను కలిపి అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎక్సైజ్ సీఐ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నో ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహించడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయని, నెల రోజుల్లో కల్తీకల్లుకు ముగ్గురు బలి అయిన నేపథ్యంలో, ఇందుకు ప్రధాన కారకుడైన సదరు ఎక్సైజ్ అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సాదుల శివ, ఆసాల నవీన్ తో పాటు రేణుకుంట్ల ప్రీతం, రాణవేణి సుధీర్ కుమార్, దబ్బెట గోపికృష్ణ, భూసారపు రాజు , ఎలకపల్లి సురేష్, వినయ్, కరీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.